# SRI A.S.N.M. GOVERNMENT COLLEGE (AUTONOMOUS)PALAKOL, W.G.DT.

# N.S.S. SOCIAL EXTENSIONACTIVITIES

**FOR THE YEAR**

**2017-18**

**Submitted by**

**Dr. K. RAM NARAYANA**
**Programme Officer,**
**Sri. A.S.N.M. Govt. College(A),PALAKOL**

# INDEX

1. Camp Sanction Order
2. About College & Special Camp
3. Volunteers list
4. Paper Clipping
5. Action Photos
6. Visitors remarks

# SRI A.S.N.M. GOVERNMENT COLLEGE (AUTONOMOUS)
# PALAKOL, W.G.DT.
# NATIONAL SERVICE SCHEME, UNIT – I&II

## About College:

Sri A.S.N.M. Government College(A), Palakol was established in 1968 and it was bifurcated into Intermediate and Degree in 1996. It went for second cycle for NAAC Accreditation in 2013 and it was awarded Autonomous Status during the academic year 2014-15. It has Two NSS units comprising 100 volunteers each. The College has been affiliated to Adikavi Nannaya University, Rajahmundry and the 2 units have been working under the Adikavi Nannaya University.

## About Special Camp:

The NSS Unit-II is headed by the Programme Officer Dr. K Ram Naryana, Lecturer in Physics with 100 volunteers. It conducted Special Camp with the permission of Programme Coordinator, NSS, Adikavi Nannaya University, Rajahmundry in the premises of the College form 02-01-2018 to 08-0-12018(7days) with 49 Volunteers with a PO.

The activities conducted during the 7 days of special camp were Campus Cleaning, Swatcha Bharath, Janmabhoomi and Vanam Manam. Further more Free Eye Camp with the help of the Lions Club, Palakol was conducted for the people of the town and the nearby villages. Dr. N Ramanaidu, M.L.A., Palakol inaugurated the camp. A number of old men and women were given spectacles at free of cost and suggested for Cataract operations. An awareness pogramme was conducted to the volunteers by the authorities of Palakol municipality on health and hygiene. In addition to that, a Free Health Checkup camp for Children was conducted by Dr. B.V.Raghavaiah, Children Specialist, Palakol and he gave medicines at free of cost for needy children who had come from nearby villages. Awareness rallies were conducted on evil-effects of plastic carrying bags and ODF. A programme on personality development was conducted for the NSS volunteers. Solar panels and water tanks in the college campus were cleaned by the volunteers during the camp period.

The camp has created awareness on ODF, environment among the volunteers and created a sense of social responsibility in the minds of volunteers.

**SRI A.S.N.M. GOVT. COLLEGE (A), PALAKOL, W.G.DT.**
**N.S.S. UNIT - II, SPECIAL CAMP - LIST VOLUNTEERS**
**(02-01-2018 TO 08-01-2018)**

| S.No. | Name of the Volunteer | Class | Sex | Cate gory | Signature |
|---|---|---|---|---|---|
| 1 | M Raju | 3rd B.Sc., (MPC) | Male | BC-B | |
| 2 | M Surya Prakash | 3rd B.Sc., (MPCs) | Male | BC-B | |
| 3 | N.S.T. Devi | 3rd B.Sc., (MPC) | Female | BC-A | |
| 4 | K. Neelima Rani | 3rd B.Sc., (MPC) | Female | BC-B | |
| 5 | G. Trimurthiraju | 3rd B.Sc., (MPC) | Male | BC-A | |
| 6 | K. Durga Prasad | 3rd B.Sc., (MPC) | Male | BC-B | |
| 7 | K Jnana Satya Durga Rao | 3rd B.Sc., (MPC) | Male | BC-B | |
| 8 | T Srinivsa Kumar | 3rd B.Sc., (MPC) | Male | BC-B | |
| 9 | G. Tataji | 3rd B.Sc., (MPC) | Male | OC | |
| 10 | B.Venkat | 3rd B.Sc., (MPCs) | Male | BC-B | |
| 11 | G. Prem Mumar | 3rd B.Sc., (MPC) | Male | BC-B | |
| 12 | K. Dhanishta Kumar | 3rd B.Sc., (MPC) | Male | SC | |
| 13 | J. Surya Chandra Rao | 3rd B.Sc., (MPCs) | Male | BC-B | |
| 14 | M Durga Prasad | 3rd B.Sc., (MPCs) | Male | OC | |
| 15 | U V V S D Varalakshmi | 3rd B.Sc., (MPC) | Female | BC-B | |
| 16 | sk.Gowsia | 3rd B.Sc., (MPC) | Male | BC-B | |
| 17 | J Rushmaeswari | 3rd B.Sc., (MPC) | Female | BC-A | |
| 18 | G.T.Lakshman | 3rd B.Sc., (MPC) | Male | BC-B | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 19 | G. Dhana Prasad | 3rd B.Sc., (MPC) | Male | BC-B | |
| 20 | P Bhavani Shankar | 3rd B.Sc., (MPC) | Male | BC-B | |
| 21 | K.V.V.Durga | 3rd B.Sc., (MPCs) | Female | BC | |
| 22 | V.Sirisha | 3rd B.Sc., (MPCs) | Female | SC | |
| 23 | Y.Naga Sai Ram | 2nd B.Sc., (MPCs) | Male | OC | |
| 24 | B.Dharmateja | 2nd B.Sc., (MPC) | Male | OC | |
| 25 | G. Balagangadhar | 2nd B.Sc., (MPCs) | Male | BC-B | |
| 26 | M. Kiran Babu | 2nd B.Sc., (MPC) | Male | BC-B | |
| 27 | Ch.D.V.Phani Kumar | 2nd B.Sc., (MPCs) | Male | BC-B | |
| 28 | Ch. Rohini durga | 2nd B.Sc., (MPCs) | Male | OC | |
| 29 | N.Benarji | 2nd B.Sc., (MPC) | Male | OC | |
| 30 | D.Raja | 2nd B.Sc., (MPCs) | Male | SC | |
| 31 | B.Jyothi | 2nd B.Sc., (BZC) | Female | BC | |
| 32 | B. Geetha Sri | 2nd B.Sc., (MPC) | Female | BC-B | |
| 33 | B.Snharani | 2nd B.Sc., (BZC) | Female | SC | |
| 34 | M.Vajram | 2nd B.Sc., (BZC) | Female | ST | |
| 35 | M. Hemalatha | 2nd B.Sc., (MPCs) | Female | BC-D | |
| 36 | G.Sravani | 2nd B.Sc., (MPC) | Female | BC-D | |
| 37 | N.Lavanya | 2nd B.Sc., (BZC) | Female | BC-B | |
| 38 | P.Venkata Sai Nagu | 2nd B.Sc., (MPC) | Male | BC-B | |
| 39 | Ch.Madhu Babu | 2nd B.Sc., (BZC) | Male | SC | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 40 | Ch. Durga Rao | 2nd B.Sc., (MPC) | Male | OC | |
| 41 | Y. Satish | 2nd B.Sc., (MPCs) | Male | BC-B | |
| 42 | D Teja | 2nd B.Sc., (MPCs) | Male | SC | |
| 43 | M Satya Vardhan | 2nd B.Sc., (MPCs) | Male | BC-D | |
| 44 | N Prabhu | 2nd B.Sc., (MPCs) | Male | SC | |
| 45 | R Vijaya babu | 2nd B.Sc., (MPCs) | Male | | |
| 46 | M Ramesh | 2nd B.Sc., (MPC) | Male | BC-A | |
| 47 | G Preethi | 3nd B.A | Female | SC | |
| 48 | P Sai Kumari | 3nd B.A | Female | BC-A | |
| 49 | P Alekhya | 3nd B.A | Female | BC-B | |
| 50 | Dr. K Ram Narayana | Programme Officer | | | |

ఈనాడు
పశ్చిమ గోదావరి
Tuesday, January 02, 2018
హోం ఈనాడు హోం

## ఏఎస్ఎన్ఎంలో సేవా కార్యక్రమాలు

**యడ్లబజారు ప్రాంతం (పాలకొల్లు), న్యూస్‌టుడే:** స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ 1, 2 విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం నుంచి ప్రత్యేక సేవా కార్యక్రమాలు జరుగుతాయని కళాశాల ప్రధానాచార్యుడు కె.శ్రీరామమూర్తి తెలిపారు. వారం రోజులు ప్రతిరోజు కళాశాల ఆవరణలో ఉచిత వైద్య శిబిరం, పచ్చదనం-పరిశుభ్రత, అవగాహన సదస్సులు, ప్రదర్శనలు, స్వచ్ఛభారత్ వంటి సేవా కార్యక్రమాలు ఎన్ఎస్ఎస్ విభాగాల సమన్వయకర్తలు పి.రాజబాబు, కె.రామనారాయణలు నేతృత్వంలో జరుగుతాయన్నారు.

## ప్రత్యేక సేవా శిబిరాలు

**పాలకొల్లు అర్బన్, జనవరి 1 :** స్థానిక ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నుంచి ఎన్ఎస్ఎస్ యూనిట్లు 1, 2 ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీరామమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ఎస్ఎస్ సేవా శిబిరాలు వారం రోజులు కళాశాలలో కొనసాగుతాయని, ప్రతి రోజూ వివిధ సేవా కార్యక్రమాలు, ఉచిత వైద్యశిబిరాలు, పచ్చదనం - పరిశుభ్రతపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎస్ఎస్ఎస్ యూనిట్ల కన్వీనర్లు పి.రాజబాబు, కె.రామనారాయణ సారథ్యంలో సుమారు 100 మంది వలంటీర్లు పాల్గొంటారని ప్రిన్సిపాల్ శ్రీరామమూర్తి పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 02 January 2018
epaper.andhrajyothy.com



ఈనాడు
పశ్చిమ గోదావరి
Wednesday, January 03, 2018
హోం ఈనాడు హోం

## ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**యడ్లబజారు ప్రాంతం (పాలకొల్లు), న్యూస్‌టుడే:** స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ 1, 2 విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక సేవా శిబిరం కార్యక్రమాలను కళాశాల ప్రధానాచార్యుడు కె.శ్రీరామమూర్తి ప్రారంభించారు. సభకు అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు వారం రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. సమాజానికి సేవ చేయడం ద్వారా దేశానికి సేవ చేసినట్లేనన్నారు. ఉప ప్రధానాచార్యుడు డాక్టర్ పి.సాయిబాబు మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ ప్రాముఖ్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ విభాగాల సమన్వయకర్తలు పి.రాజబాబు, డాక్టర్ కె.రామనారాయణలు సేవా కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల సీపీడీసీ కార్యదర్శి డాక్టర్ బి.వి.రాఘవయ్య, పూర్వ విద్యార్థి సంఘ అధ్యక్షుడు బి.రమాకాంత్, సహాయ కార్యదర్శి చల్లా ఆదినారాయణ, కోశాధికారి ముచ్చర్ల సత్యనారాయణ, న్యాయవాది చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కె శ్రీరామ్మూర్తి

## వలంటీర్లు సేవకు అంకితం కావాలి

**పాలకొల్లు అర్బన్ జనవరి 2:** ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు సేవా కార్యక్రమాల ద్వారా ఎన్నో సామాజిక అంశాలను అవగాహన పరచుకోవచ్చునని, ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే శ్రీరామ్మూర్తి అన్నారు. కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ 1, 2 యూనిట్లు ఆధ్వర్యంలో చేపట్టిన సేవా శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ఈ సేవా శిబిరాలు ఈ నెల 8వ తేదీ వరకు జరుగుతాయని, వలంటీర్లు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పీ సాయిబాబా, ఎన్‌ఎస్‌ఎస్ ప్రాముఖ్యతను వివరించారు. పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు బీ రమాకాంత్, సంయుక్త కార్యదర్శి చల్లా ఆదినారాయణ, కోశాధికారి ముచ్చర్ల సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు, న్యాయవాది చక్రవర్తి, డాక్టర్ బీ రాఘవయ్య ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పి. రాజబాబు, డాక్టర్ కె రామనారాయణ ప్రసంగించారు. మంగళవారం కళాశాలలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించి అడవిపాలెం, కొంతేరు గ్రామాల్లో కంటి సమస్యలతో బాధపడేవారి వివరాలను సేకరించారు. వారికి బుధవారం కళాశాలలో జరిగే మెగా కంటి వైద్యశిబిరం ద్వారా పరీక్షలు నిర్వహించి అవసరమైన ఆపరేషన్లకు సిఫార్సు చేస్తామని ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్లు తెలిపారు.

ఆంధ్రజ్యోతి Wed, 03 January 2018
epaper.andhrajyothy.com//c/25055669

## ఎన్‌ఎస్‌ఎస్ సేవలతో చైతన్యం పెరుగుతుంది

**పాలకొల్లుటౌన్:** ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని సీపీడీసీ కార్యదర్శి డాక్టర్ బీవీ రాఘవయ్య అన్నారు. స్థానిక ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్‌ఎస్‌ఎస్ సేవా శిబిరాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవ సభకు కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీడీసీ కార్యదర్శి రాఘవయ్య మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ సేవా కార్యక్రమాల ద్వారా స్వచ్ఛభారత్, రక్తదానం వంటి కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన మరింత పెరుగుతుందన్నారు. ప్రిన్సిపల్ శ్రీరామమూర్తి మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు 8వ తేదీ వరకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని వివరించారు. తొలిరోజు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కళాశాల ఆవరణలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. అలాగే అడవిపాలెం, కొంతేరు గ్రామాలకు వెళ్లి కంటి సమస్యలతో బాధపడుతున్న వారి వివరాలు సేకరించారు. 3వ తేదీన కళాశాల ఆవరణలో మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు చెప్పారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.సాయిబాబు, పూర్వ విద్యార్థి సంఘాధ్యక్షుడు బొక్కా రమాకాంత్, సహాయ కార్యదర్శి చల్లా ఆదినారాయణ, కోశాధికారి ముచ్చర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి పశ్చిమగోదావరి Wed, 03 January 2018
epaper.sakshi.com//c/25056285

సాక్షి మన పాలకొల్లు
5 పశ్చిమగోదావరి | గురువారం | 4 | 1 | 2018

ఈనాడు పశ్చిమ గోదావరి
Thursday, January 04, 2018

## కంటి సమస్యలపై అప్రమత్తత అవసరం

**పాలకొల్లు టౌన్:** కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఎన్ఎస్ఎస్ సేవా శిబిరంలో భాగంగా స్థానిక ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం పాలకొల్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే రామానాయుడు శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో 251 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు, వీరిలో 25 మందికి ఉచితంగా శస్త్రచికిత్సలు, 31మందికి కళ్లజోళ్లు అందజేసినట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు దేవత నాగ రవికుమార్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్.శ్రీరామ్మూర్తి, ఏఎంసీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీభగవాన్‌రాజు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు గాదె జనార్ధనగుప్త, కార్యదర్శి కేవీ నరసింహం, కోశాధికారి కె.జయభారత రెడ్డి, మాజీ అధ్యక్షుడు బీవీ రాధారమణ గుప్త, సీపీడీసీ కార్యదర్శి బీవీ రాఘవయ్య, విద్యార్థి సంఘం అధ్యక్షుడు రమాకాంత్ పాల్గొన్నారు.

## ఆదర్శంగా ఎన్ఎస్ఎస్ సేవాకార్యక్రమాలు

**యడ్లబజారు, (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే:** జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్ ) కార్యక్రమాలు ఆదర్శనీయంగా ఉంటాయని శాసనసభ్యుడు డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా కంటి వైద్యశిబిరం బుధవారం ఆయన ప్రారంభించారు. 256 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 30 మందికి కళ్లజోళ్లు, 26 మందికి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు గుర్తించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ పి.సాయిబాబు, కళాశాల అభివృద్ధి కమిటీ కార్యదర్శి డాక్టర్ బి.వి.రాఘవయ్య, ఎన్ఎస్ఎస్ యూనిట్ సమన్వయకర్తలు పి.రాజబాబు, కె.రామనారాయణ, ప్రముఖ వ్యాపారవేత్త బొండాడ రాధారమణగుప్త, గాదె జనార్ధనగుప్త, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పాలకొల్లు టౌన్
పాలకొల్లు · టౌన్ · అర్బన్ · క్రైం
ఆంధ్రజ్యోతి 5
పశ్చిమ గోదావరి • గురువారం
4 జనవరి 2018
www.andhrajyothy.com

# 256 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు

**పాలకొల్లు, జనవరి 3:** స్థానిక ఏఎస్ ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ రెండు యూనిట్లు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం రెండో రోజు లయన్స్ క్లబ్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే నిమ్మల ప్రారంభించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ కె శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 256 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, 26 మందికి ఆపరేషన్లు అవసరమవుతాయని, 30 మందికి కళ్ళజోళ్ళు అవసరమని గుర్తించారు. అవసరమైన వారికి కళ్ళజోళ్ళు ఉచితంగా అందించడంతో పాటు ఆపరేషన్లు అవసరమైన వారికి ఆపరేషన్లు ఉచితంగా చేయడం జరుగుతుందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దేవత రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో బీవీ రాధారమణ గుప్త, జీ జనార్ధన గుప్త, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, లయన్స్ క్లబ్ సభ్యులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లు పీ రాజుబాబు, డాక్టర్ కె. రామనారాయణ, సీపీడీసీ కార్యదర్శి డాక్టర్ రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

4 ఆంధ్రజ్యోతి
పశ్చిమ గోదావరి • శుక్రవారం
5 జనవరి 2018
www.andhrajyothy.com
పాలకొల్లు
నియోజకవర్గం
పాలకొల్లు · రూరల్ · క్రైం · యలమంచిలి · పోడూరు



సాక్షి
మన పాలకొల్లు
5





ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

# పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ

**పాలకొల్లు టౌన్, జనవరి 4:** ఆరోగ్య-పరిశుభ్రతపై ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పట్టణ ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రిన్సిపాల్ కె. శ్రీరామమూర్తి పిలుపునిచ్చారు. గురువారం ఎఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాలలో మూడో రోజు నిర్వహించిన ఎస్ఎస్ఎస్ క్యాంప్‌లో ఆరోగ్య-పరిశుభ్రత అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మూర్తి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో బయట మార్కెట్‌లో, హోటల్స్‌లో, ఆహార పదార్థాలు విక్రయించే దుకాణాల్లో పరిశుభ్రత పాటించడం లేదని, తద్వారా ప్రజలు అనేక అనారోగ్యాలకు గురవుతున్నార న్నారు. దీనిపై ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. పురపాలక సంఘం, స్వచ్ఛభారత్ విభాగం నుంచి శ్రీవిద్య, మణికంఠలు పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్య-పరిశుభ్రతపై ప్రభుత్వం అనేక రకాల చర్యలు చేపట్టిందని, పట్టణాలు, నగరాల్లో పేరుకుపోయిన చెత్తను తడిచెత్త, పొడిచెత్తగా విభజించి తదానుగుణంగా డంపింగ్ యార్డులకు తరలిస్తున్నామన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ల సమన్వయకర్తలు పి.రాజబాబు, డాక్టర్ కె.రామానారాయణ, సీపీడీసీ కార్యదర్శి డాక్టర్ బీవీ రాఘవయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కాజ, కొంతేరు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బహిరంగ మలవిసర్జనకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు.

# ఆహార పదార్థాల్లో పరిశుభ్రత లేక అనారోగ్యం

**పాలకొల్లు టౌన్ :** బయట మార్కెట్లో హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో ఆహార పదార్థాల తయారీలో పరిశుభ్రత పాటించకపోవడం వల్లే ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని స్థానిక ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీరామ్మూర్తి హెచ్చరించారు. ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఏఎస్ఎన్ఎం కళాశాలలో గురువారం ×ఆరోగ్యం-పరిశుభ్రత₹పై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ ఆహార పదార్థాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాలకొల్లు పురపాలక సంఘం స్వచ్ఛభారత్ విభాగం ప్రతినిధులు శ్రీవిద్య, మణికంఠ, ఎన్ఎస్ఎస్ యూనిట్ సమన్వయకర్తలు పి.రాజబాబు, డాక్టర్ కె.రామనారాయణ, సీపీడీసీ కార్యదర్శి బీవీ రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు. సదస్సు అనంతరం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కాజ, కొంతేరు గ్రామాల్లో పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించారు.


ఈనాడు
పశ్చిమ గోదావరి
Friday, January 05, 2018
హోం ఈనాడు హోం

## ఆదర్శంగా ఎన్‌ఎస్ఎస్ సేవాకార్యక్రమాలు

**యడ్లబజారు, (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే:** జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్ ) కార్యక్రమాలు ఆదర్శనీయంగా ఉంటాయని శాసనసభ్యుడు డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా కంటి వైద్యశిబిరం బుధవారం ఆయన ప్రారంభించారు. 256 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 30 మందికి కళ్లజోళ్లు, 26 మందికి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు గుర్తించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ పి.సాయిబాబు, కళాశాల అభివృద్ధి కమిటీ కార్యదర్శి డాక్టర్ బి.వి.రాఘవయ్య, ఎన్ఎస్ఎస్ యూనిట్ సమన్వయకర్తలు పి.రాజబాబు, కె.రామనారాయణ, ప్రముఖ వ్యాపారవేత్త బొండాడ రాధారమణగుప్త, గాదె జనార్ధనగుప్త, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.


సాక్షి

మన పాలకొల్లు

5 పశ్చిమగోదావరి | శనివారం | జనవరి | 6 | 2018

రిపోర్టర్ల ఫోన్ నంబర్లు : పాలకొల్లు టౌన్ - ఎస్.సుబ్రహ్మణ్యం, 97053 46803, పాలకొల్లు అర్బన్ - కె.శాంతారాం, 90103 35526, పాలకొల్లు సెంట్రల్ - టి.రాంబాబు, 90520 26195, పోడూరు - బి.చిట్టిబాబు, 73309 35849, యలమంచిలి - జి.వెంకట శ్రీనివాస్, 97053 46927




## పోలిథిన్ క్యారీ బ్యాగ్‌లు వినియోగించొద్దు

**పాలకొల్లు టౌన్:** పోలిథిన్ క్యారీబ్యాగ్‌లను అందరూ స్వచ్ఛందంగా నిషేధించాలని స్థానిక ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీరామ్మూర్తి పిలుపునిచ్చారు. కళాశాల 1, 2 ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా శుక్రవారం పోలిథిన్ క్యారీబ్యాగ్‌ల నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. 'ప్లాస్టిక్ కవర్ల వాడకం మానండి–పర్యావరణాన్ని కాపాడండి' అనే నినాదంతో ఉన్న కరపత్రాలను ప్రిన్సిపల్ విడుదల చేశారు. విద్యార్థులకు 'విద్య–వికాసం' అంశంపై వక్తృత్వ పోటీ నిర్వహించారు. సీపీడీసీ కార్యదర్శి బీవీ రాఘవయ్య, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.


ఈనాడు పశ్చిమ గోదావరి

Saturday, January 06, 2018

హోం ఈనాడు హోం




ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

## ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని అరికట్టాలి

**యడ్లబజారు ప్రాంతం (పాలకొల్లు), న్యూస్‌టుడే:** స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. సేవా కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు శుక్రవారం 'ప్లాస్టిక్ సంచుల నిషేధం - పర్యావరణ పరిరక్షణ'పై అవగాహన సదస్సును నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యుడు కె.శ్రీరామమూర్తి ప్లాస్టిక్ సంచుల వాడకం మానండి - పర్యావరణాన్ని కాపాండి అనే నినాదంతో కరపత్రాలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచులు వాడకం ఆరోగ్యానికి హానికరమని. పర్యావరణానికి ప్రమాదకరమన్నారు. ఎన్ఎస్ఎస్ విభాగాల సమన్వయకర్తలు పి.రాజబాబు, డాక్టర్ కె.రామనారాయణల నేతృత్వంలో కార్యకర్తలు యడ్లబజారు ప్రాంతం, యాళ్ళవానిగరువు, కొంతేరు గ్రామాల్లో ప్రదర్శన నిర్వహించి ప్రజలకు కరపత్రాలను పంచారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా విద్య-వికాసం కింద విద్యార్థులకు వక్తృత్వ, ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల సీపీడీసీ కార్యదర్శి డాక్టర్ బి.వి.రాఘవయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### సర్వేతో సరిహద్దు తగాదాలకు చెక్

**పాలకొల్లు టౌన్, జనవరి 6:** సరిహద్దు తగాదాలు సర్వేతోనే తీరతాయని మున్సిపల్ కమిషనర్ ఎ.రామ్మోహనరావు అన్నారు. స్థానిక 17వ వార్డులోని అచ్యుగొట్లపాలెంలో రెండు కుటుంబాలు డ్రయినేజీ ఉన్న స్థలం తమదంటే తమదని వాదులాడుకుంటూ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో శనివారం వివాదాస్పద స్థలాన్ని కమిషనర్ రామ్మోహన్‌రావు పరిశీలించి స్థలం పురపాలక సంఘానిది కావచ్చునని, సర్వే చేసి సరిహద్దులు తేలుస్తామని దీంతో తగాదాకు తెరపడుతుందన్నారు.

పాలకొల్లు టౌన్
పాలకొల్లు - టౌన్ - అర్బన్ - క్రైం
ఆంధ్రజ్యోతి 5
పశ్చిమ గోదావరి • ఆదివారం
7 జనవరి 2018
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి Sun, 07 January 2018
epaper.andhrajyothy.com//c/25173021

సాక్షి
5 పశ్చిమగోదావరి | ఆదివారం | జనవరి | 7 | 2018
మన పాలకొల్లు



సాక్షి Sun, 07 January 2018
epaper.sakshi.com//c/25173161

# ఉచిత వైద్య పరీక్షలు

**పాలకొల్లు అర్బన్, జనవరి 6:** స్థానిక ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ 1,2 యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా శిబిరాల్లో భాగంగా 5వ రోజు శనివారం పిల్లలకు ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విటమిన్ లోపం, జలుబు, దగ్గు, జ్వరం, తదితర వ్యాధులకు గురైన చిన్నారులకు రూ. 30వేలు విలువగల మందులు, సిరప్‌లు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉచిత వైద్యసేవలు అందించి మందులు అందించిన సీపీడీసీ కార్యదర్శి డాక్టర్ బివి రాఘవయ్య (చిన్నపిల్లల వైద్యులు)ను ప్రత్యేకంగా అభినందించారు.

ఆంధ్రజ్యోతి Sun, 07 January 2018
epaper.andhrajyothy.co

# పిల్లలందరూ ఆరోగ్యంగా ఉండాలి

**పాలకొల్లు టౌన్ :** నేటి పిల్లలంతా ఆరోగ్యంగా ఉండాలని స్థానిక ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీరామ్మూర్తి ఆకాంక్షించారు. ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా శనివారం కళాశాల ఆవరణలో ఉచితంగా చిన్న పిల్లల వైద్య శిబిరం నిర్వహించారు. ప్రిన్సిపల్ శ్రీరామ్మూర్తి శిబిరాన్ని ప్రారంభించారు. చిన్న పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ బీవీ రాఘవయ్య శిబిరంలో చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ రాఘవయ్య సౌజన్యంతో చిన్నారులకు అవసరమైన మందులు అందజేశారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, కో ఆర్డినేటర్లు, పి.రాజబాబు, డాక్టర్ కె.రామనారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాక్షి పశ్చిమగోదావరి Sun, 07 January 2018
epaper.sakshi.com//c/25173135

ఈనాడు పశ్చిమ గోదావరి
Sunday, January 07, 2018 హోం ఈనాడు హోం

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**యడ్లబజారు ప్రాంతం (పాలకొల్లు), న్యూస్‌టుడే:** స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం పిల్లల వైద్యశిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని కళాశాల ప్రధానాచార్యుడు కె. శ్రీరామమూర్తి ప్రారంభించారు. వైద్యుడు బి.వి. రాఘవయ్య చిన్నారులకు వైద్య పరీక్షలు చేశారు. కళాశాల సీపీడీసీ కార్యదర్శి రాఘవయ్య రూ. 30 వేలు విలువైన మందులను అందజేశారు. ఎన్.ఎస్.ఎస్ విభాగాల సమన్వయకర్తలు పి. రాజబాబు, డాక్టర్ కె. రామనారాయణల నేతృత్వంలో కార్యకర్తలు అడవిపాలెం, కొంతేరు గ్రామాల్లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈనాడు పశ్చిమ గోదావరి
Monday, January 08, 2018 హోం ఈనాడు హోం

## ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**యడ్లబజారు ప్రాంతం (పాలకొల్లు), న్యూస్‌టుడే:** అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమంలో భాగంగా వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సును ఆదివారం నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యుడు కె. శ్రీరామమూర్తి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పలు ఉపాధి అవకాశాలు ఉన్నాయని, యువత వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు వనం-మనం కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలో పిచ్చి మొక్కలు తొలగించి, మంచినీటి ట్యాంకును శుభ్రం చేశారు. విద్యార్థులకు పలు ఆటలపోటీలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విభాగాల సమన్వయకర్తలు పి. రాజబాబు, డాక్టర్ కె. రామనారాయణల నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ సబితా మహిళా జూనియర్ కళాశాల ప్రధానాచార్యుడు సిరిల్ జోసఫ్ కొరియా, ఉప ప్రధానాచార్యుడు డాక్టర్ పి. సాయిబాబు, సీపీడీసీ కార్యదర్శి డాక్టర్ బి.వి. రాఘవయ్య, జేకేసీ సమన్వయకర్త ఎ. సత్యనారాయణ, ఎం. కిరణ్‌కుమార్, శిరీష పాల్గొన్నారు.

ఈనాడు పశ్చిమ గోదావరి
Tuesday, January 09, 2018 హోం ఈనాడు హోం

# యువసేన.. సమాజ సేవ

**✱ పరిశుభ్రత, ప్రజారోగ్యానికి కృషి ✱ ఎన్‌ఎస్‌ఎస్‌ శిబిరంలో విద్యార్థుల సేవాభావం**

**పాలకొల్లు, న్యూస్‌టుడే:** మన పరిసరాల శుభ్రతే... మన ఆరోగ్యమనే దిశగా విద్యార్థులు, విద్యార్థినులు శ్రమదానంలో భాగస్వాములయ్యారు. పాలకొల్లులోని అడ్డేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్‌.ఎస్‌.ఎస్‌) విభాగాల ప్రత్యేక కార్యక్రమంలో ఏడు రోజుల పాటు పలు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. త్వరలో జరగబోయే 50 ఏళ్ల వేడుకలకు కళాశాలను తీర్చిదిద్దుతున్నారు. ఆవరణలో మొక్కలు నాటారు. కళాశాల సమీపంలోని పేద, మధ్య తరగతి వర్గాలకు చేయూత అందించేందుకు వైద్య శిబిరాలు నిర్వహించారు. జన్మభూమి - మాఊరు సభల్లో స్వచ్ఛతపై ప్రజలకు ప్రదర్శనలు నిర్వహించారు. ప్రజల్లో స్వచ్ఛత పై అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు గ్రామాల్లో నూరు శాతం మరుగుదొడ్ల సదుపాయంపై సర్వే జరిపారు. అడవిపాలెం గ్రామంలోను పలు సేవా కార్యక్రమాలను ఎన్‌.ఎస్‌.ఎస్‌ కార్యకర్తలు నిర్వహించారు. కళాశాల ప్రధానాచార్యుడు కె.శ్రీరామమూర్తి, ఎన్‌.ఎస్‌.ఎస్‌ అధికారులు పి.రాజాబాబు, డాక్టర్‌ కె.రామనారాయణ తదితరుల నేతృత్వంలో విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు.



కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల శ్రమదానం



గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లపై సర్వే ఇలా

### కలిసికట్టుగా..



శిబిరం ద్వారా ఏడురోజుల పాటు విద్యార్థులందరం కలిసికట్టుగా సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నాం. వైద్యశిబిరాలకు చిన్నపిల్లలు, వృద్ధులను తీసుకొచ్చి వైద్యసేవలు అందేలా సేవలందించాం. ఇటువంటి కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఎంతో ఆనందంగా ఉంది. ప్రతిఒక్కరిలోనూ సేవ చేయాలనే తలంపు రావాలి. - **ఎన్‌కె.గాస్య, బీఎస్సీ**

### అంతులేని సంతృప్తి



నేను చదువుతున్న కళాశాలను శుభ్రపర్చడంతోపాటు పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు ఎంతో సంతృప్తి లభించింది. చదువుతోపాటు ఇటువంటి కార్యక్రమాలపై ఆసక్తి పెంచేలా ఎన్‌.ఎస్‌.ఎస్‌. అధికారులు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఈ స్ఫూర్తితోనే గ్రామాల్లో విద్యార్థులందరం కలిసి ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. - **జి.సందీప్‌కుమార్‌, బీఏ**

### పరిశుభ్రతే ముఖ్యం

కళాశాల ప్రాంగణంతోపాటు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టాం. ప్రజల్లో అవగాహన పెంచేలా ప్రచారం జరిపాం. వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించి బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలనకు సహకరిద్దామనే నినాదాన్ని ఇచ్చాం. - **ఎండి.వెల్క జీకాం, పి.అలేఖ్య, బీఏ**





### ఆత్మస్థైర్యంతో ముందుకు



సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల మాలో ఆత్మస్థైర్యం పెరిగింది. అందరం కలిసి పనిచేస్తే ప్రతి అంశం విజయవంతమవుతుంది. మొన్నటి వరకు పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో కనిపించిన కళాశాల ప్రాంగణం ఇప్పుడు పరిశుభ్రంగా మారింది. కళాశాల భవన సముదాయాలు కొత్తగా కనిపిస్తున్నాయి. మేమందరం కలిసి ఇలాగా చేసుకున్నాం. - **డి.రాజా, బీఎస్సీ**

---

# ఎన్‌ఎస్‌ఎస్‌తో సామాజిక చైతన్యం

**పాలకొల్లు అర్బన్‌, జనవరి 8:** ఎన్‌ఎస్‌ఎస్‌ సేవా కార్యక్రమాలు ద్వారా విద్యార్థుల్లో సామాజిక చైతన్యం ఏర్పడుతుందని ఏఎస్‌ఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌ కె శ్రీరామ్మూర్తి అన్నారు. వారం రోజులుగా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్‌ 1, 2 యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు చివరి రోజు సోమవారం జరిగిన కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వలంటీర్లు కళాశాల ఆవరణను శుభ్రపరచి, చెత్తా, చెదారం తొలగించారు. అదేవిధంగా జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. వైద్య, రక్తదాన, కంటి పరీక్షా శిబిరాలు నిర్వహించడంతోపాటు కొన్ని గ్రామాల్లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో కూడా వలంటీర్లు సేవలందించారని, వారిని ప్రోత్సహించిన ఎన్‌ఎస్‌ఎస్‌ కన్వీనర్లు పీ రాజుబాబు, డాక్టర్‌ కె రామనారాయణలను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమాల్లో అడవిపాలెం సర్పంచ్‌ జి అశోక్‌ కుమార్‌, సీపీడీసీ కార్యదర్శి డాక్టర్‌ బీవీ రాఘవయ్య, వైస్‌ ప్రిన్సిపాల్‌ సాయిబాబు, రామకృష్ణ, తదితరులు ప్రసంగించారు.




ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్‌ శ్రీరామ్మూర్తి


ఆంధ్రజ్యోతి Tue, 09 January 2018
epaper.andhrajyothy.com//c/25232158


---

# ఎన్‌ఎస్‌ఎస్‌ సేవా కార్యక్రమాలు అభినందనీయం

**పాలకొల్లు టౌన్‌ :** ఎన్‌ఎస్‌ఎస్‌ సేవా కార్యక్రమాలు అభినందనీయమని స్థానిక ఏఎస్‌ఎన్‌ఎం కళాశాల ప్రిన్సిపల్‌ కె.శ్రీరామ్మూర్తి అన్నారు. కళాశాలలో గత 7 రోజులుగా నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్‌ సేవా కార్యక్రమాలు సోమవారంతో ముగిశాయి. ముగింపు సభకు ప్రిన్సిపల్‌ శ్రీరామ్మూర్తి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ కళాశాల 1, 2 యూనిట్ల ఆధ్వర్యంలో దిగ్విజయంగా ఎన్‌ఎస్‌ఎస్‌ సేవా కార్యక్రమాలు జరగడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎన్‌ఎస్‌ఎస్‌ యూనిట్ల వలంటీర్లను, సమన్వయకర్తలు పి.రాజబాబు, డాక్టర్‌ కె.రామనారాయణను ప్రత్యేకంగా అభినందించారు. చివరి రోజున కళాశాల భవన సముదాయాన్ని శుభ్రం చేశారు. మొక్కలు నాటారు. సీపీడీసీ కార్యదర్శి డాక్టర్‌ బీవీ రాఘవయ్య, వైస్‌ ప్రిన్సిపల్‌ డాక్టర్‌ పి.సాయిబాబు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.


సాక్షి Tue, 09 January 2018
epaper.sakshi.com//c/25232543

*ACTION PHOTOS*

**INAUGURATION**









**PRINCIPAL & GUEST Addressing the Volunteers**




**Volunteers Cleaning The College Campus**

# FREE EYE CAMP



**Inaguaration by Dr.N. RAMANAIDU, M.L.A. Palakol**

 

**Eye Check up for Public**

# SWATCHA BHARAT












# AWARENESS ON HEALTH & HYGIENE




**Addressing the Volunteers by NSS PO Dr. K Ram Narayana**






**Awareness developed among the Volunteers by Resource Persons**

# AWARENESS RALLY ON O.D.F








**O.D.F Rally in Adopted Village Under Janmabhoomi Programme by Volunteers**

# AWARENESS ON ABOLISHING PLASTIC CARRYING BAGS




**Principal Addressing the NSS Volunteers**







**Rally & Distribution of Pamphlets exposes Hazards of Using Plastic Bags**

# FREE MEDICAL CAMP FOR CHILDREN







**Check up & Distribution of medicine by Dr. B.V. Raghavaiah**

# 5K RUN UNDER JANMABHOOMI PROGRAMME






**Cleaning of Water Tank & Solar Panels by NSS Volunteers**

# VALIDICTORY




**Addressed to NSS Volunteers by Principal**







**Addressed to NSS Volunteers by Guests**

# VOLUNTEERS REMARKS




